క్లుప్తంగా

దీపావళి శుభాకాంక్షలు


పి.రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆ కాలంలో నరకాసురుడిని సత్యభామ వధిస్తే దీపావళి పండుగ చేసుకోవడం జరిగిందన్నారు. చెడు పై ఎప్పుడూ మంచే గెలుస్తుందని, ప్రజల మనసు చూరగొన్న జననేత జగనన్నే ఎప్పుడూ గెలుస్తాడని, 2024లో కూడా జగనన్నే సీఎం అని ఆయన అన్నారు. జగనన్న హయాంలో ఇది 5వ దీపావళి పండుగ అని ఈ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఈ ఐదేళ్ల ప్రతి కుటుంబం సంతోషంగా జీవనం సాగించిందన్నారు. ఈ సంతోషం కల కాలం ఉండాలంటే జగనన్నను సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు సంతోషంగా దీపావళి పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

పరామర్శ

జమ్మలమడుగు : వైఎస్సార్‌సీపీ దళిత నాయకుడు మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ దావీదు కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి పరామర్శించారు. శనివారం ఉదయం దావీదుకు అనారోగ్యం పూర్తిగా క్షీణించడంతో విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే నేతాజీ నగర్‌కాలనీలో ఉన్న దావీదు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. వైఎస్సార్‌సీపీ మున్సిపల్ వైస్ చైర్మన్ సింగరయ్య, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మార్బల్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

చెన్నూరు : మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి పాటుబడిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే మహానేత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఆయన తనయులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ కమలాపురం నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ అన్వర్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మైనార్టీ నాయకులతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలోని సీకే దిన్నె, పెండ్లిమర్రి, కమలాపురం మండలాల మైనారిటీలకు షాదీఖానాలు మంజూరు చేశారన్నారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కరీం, మండల కో ఆప్షన్ నెంబర్ వారిష్, ఎంపీటీసీ సాధిక్ అలీ తదితర నాయకులు పాల్గొన్నారు.

కరువు నివారణ చర్యలు చేపట్టాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: రాయలసీమలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరువు నివారణ చర్యలు చేపట్టాలని ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఆర్‌సీపీ కార్యాలయంలో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో ఆర్‌సీపీ ఆధ్వర్యంలో కరువు యాత్రలు నిర్వహిస్తున్నామన్నారు. కడప అనంతపురం, కర్నూలు జిల్లాలలో కరువు మండలాలను గుర్తించాలన్నారు. పది రోజులపాటు సీమ ప్రాంతంలో పర్యటించి కడపలో ముగింపు సభ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు

శరవేగంగా జగనన్న ఇళ్ల నిర్మాణ పనులు

- ఒక్కో ఇంటికి రూ. 1.80 లక్షలు మంజూరు
- నల్లపురెడ్డిపల్లెలో 60 శాతం ఇళ్ల నిర్మాణాలు పూర్తి


నల్లపురెడ్డిపల్లె జగనన్న కాలనీలో వేగంగా జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలు

పులివెందుల రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సొంతింటి కల నెరవేర్చే విధంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో జగనన్న కాలనీల పేరుతో ఊర్లను నిర్మిస్తున్నారు. పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామ సమీపంలో సుంకులమ్మపేటలో జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గ్రామంలో 200 మంది పేదలకు ఇళ్లు మంజూరు కాగా.. ఇప్పటివరకు 120 గృహాలు పూర్తై ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ.1.80 లక్షలతో పాటు ఉపాధి హామీ పథకం కింద రూ.30 వేలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేశారు. సొంతింటి కల నెరవేరతుండటంతో ఇళ్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. డిసెంబర్ నెలలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని ఇళ్లలోకి చేరుతున్నట్లు లబ్ధిదారులు అంటున్నారు. జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలైన మంచినీరు, విద్యుత్ కనెక్షన్లు, సీసీ రోడ్లు ఏర్పాటు చేశారు. హౌసింగ్ అధికారులు కూడా ఎప్పటికప్పుడు జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తూ నాణ్యతగా నిర్మించేలా చర్యలు చేపడుతున్నారు.

ఆనందంగా ఉంది



జగనన్న కాలనీల పేరుతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఊర్లను నిర్మిస్తుండటం చాలా ఆనందంగా ఉంది. కాలనీల్లో మౌలిక సదుపాయాలు అన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వం అందించే డబ్బులే కాక సొంత డబ్బులతో ఇళ్ల నిర్మాణాలను ఎంతో సుందరంగా తీర్చిదిద్దుకుంటున్నాం.

– రమేష్ (లబ్ధిదారుడు), నల్లపురెడ్డిపల్లె

ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం



గ్రామీణ ప్రాంతాలలో సైతం జగనన్న కాలనీల్లో నాణ్యతగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. జగనన్న కాలనీల పేరుతో ఊర్లను నిర్మిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం. కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇళ్లను నాణ్యతగా నిర్మించడంపట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– శ్రీనివాసులు(ఇళ్ల లబ్ధిదారుడు), నల్లపురెడ్డిపల్లె

వైఎస్ జగన్‌తోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి


ప్రజలకు బ్రోచర్‌ను అందిస్తున్న వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ హాలు గంగాధరరెడ్డి

పులివెందుల టౌన్ : రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి రాష్ట్రాభివృద్ధి జరుగుతోందని వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ హాలు గంగాధరరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక అంకాలమ్మపేట సచివాలయం పరిధిలోని చిన్నరోశిరెడ్డి వీధి, ప్రశాంతి నగర్, సాయిబాబా స్కూలు వీధి, ఆదర్శ స్కూలు వీధి ప్రాంతాలలో «ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే» కార్యక్రమం నిర్వహించారు. ఆయా ప్రాంతాలలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అమలు అవుతున్న తీరును వివరిస్తూ గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి గల వ్యత్యాసాలను, పథకాల అమలును వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం పాదయాత్ర చేసి ముఖ్యమంత్రి పదవిని చేపట్టారన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టినప్పటి నుంచి సీఎం వైఎస్ జగన్ ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందారన్నారు. అందుకే మళ్లీ ఏపీకి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ చంద్రమౌళి, కౌన్సిలర్లు కొండన్రావు, వైఎస్సార్‌సీపీ నాయకులు డేనియల్ బాబు, సంపత్, శ్రీరాములు, రమేష్ సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి సమ్మె

కడప వైఎస్ఆర్ సర్కిల్: ఈనెల 14 నుంచి జిల్లా వ్యాప్తంగా దస్తావేజు లేఖరులు, స్టాంపు వెండర్లు నిర్వహిస్తున్న సమ్మెను జయప్రదం చేయాలని దస్తావేజు లేఖర్ల వృత్తి పరిరక్షణ సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి వేణుగోపాల్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని పాత రిమ్స్‌లో దస్తావేజు లేఖర్ల వృత్తి పరిరక్షణ జిల్లా సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభు త్వం ఈనెల 14వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖలో ప్రైమ్ 2.0 రిజిస్ట్రేషన్ విధానాన్ని అమలు చేయడం వలన రాష్ట్రంలోని దస్తావేజు లేఖర్లు, వెండర్లు, డీటీపీ ఆపరేటర్లు జీవనోపాధి కోల్పోతారన్నారు. ఈ కార్యక్రమంలో దస్తావేజులేఖర్ల వృత్తి పరిరక్షణ సమితి నాయకులు సంజీవరాయుడు, ఓబు లేసు, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

నేడు ప్రముఖ వైద్య నిపుణుల రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ దినేష్‌కుమార్‌రెడ్డి కిడ్నీలో రాళ్లు, కిడ్నీ వాపు, కిడ్నీ గడ్డలు, కిడ్నీ అండ్ యూరిన్ ఇన్‌ఫెక్షన్, మూత్ర సమస్యలు, తదితర జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె సంబంధిత జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ వైద్యులు డాక్టర్ డి.వి.నారాయణరెడ్డి ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండి ఎండోస్కోపీ, కోలోనోస్కోపీ, అన్ని జీర్ణకోశ, లివర్, ప్యాంక్రియాస్ క్యాన్సర్లకు ఆపరేషన్లు చేస్తారన్నారు. ప్రముఖ షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ వై.జి.హర్షవర్ధన్‌రెడ్డి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. షుగర్ పరీక్షలు చేయించుకోవాలనుకునేవారు పడగడుపున ఏమి తినకుండా రావాలన్నారు.

ఈ అవకాశాన్ని పులివెందు ల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నా రు. మరిన్ని వివరాలకు 9963170177, 08568 286189 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

మట్టి ప్రమిదలకు భలే గిరాకీ


మట్టి ప్రమిదలను కొనుగోలు చేస్తున్న మహిళలు


వివిధ ఆకృతులలో ఉన్న మట్టి ప్రమిదలు,

పులివెందుల టౌన్ : అటు దీపావళి, ఇటు కార్తీక మాసం ప్రారంభం కావడంతో పులివెందుల పట్టణంలో మట్టి ప్రమిదలకు భలే గిరాకీ ఏర్పడింది. దీపావళి మొదలు కార్తీక మాసాంతం వరకు ప్రతి ఇళ్లు దీప కాంతులతో విరాజిల్లుతుంది. దీంతో మహిళలు ఎక్కడ చూసినా మట్టి ప్రమిదలను కొనుగోలు చేస్తున్నారు. పట్టణంలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో మట్టి దీపాల దుకాణాలు వెలిశాయి. ఈ దుకాణాలలో వివిధ రకాల ఆకృతులలో ఉన్నటువంటి మట్టి ప్రమిదలు, కుందులు మహిళలను ఆకర్షిస్తున్నాయి. చిన్న ప్రమిదలు డజన్ రూ.50లు, ఒక్కొక్కటి రూ.10లు, పెద్ద ప్రమిదలు డజన్ రూ.100ల చొప్పున విక్రయిస్తున్నారు. వీటిని తమిళనాడు ప్రాంతం నుంచి దిగుమతి చేసుకుని విక్రయిస్తున్నారు. దీపావళి పండుగను పర్యావరణ పరిరక్షణ కోసం దీపపు కాంతులతో వెలుగును నింపుటకు ప్రజలు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని పలువురు చర్చించుకుంటున్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు


కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సుధాకర్‌రెడ్డి

చింతకొమ్మదిన్నె : కడప–రాయచోటి ప్రధాన రహదారిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ఎటువంటి ర్యాగింగ్‌కు అవకాశంలేదని, కళాశాల ఆవరణలో ప్రతి విద్యార్థి సోదర భావంతో మెలగాలన్నారు. పాఠ్యపుస్తకాల ద్వారా, అధ్యాపకుల ద్వారా పొందిన విజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో ప్రయోగించి వాటి ఫలితాలను నేరుగా గమనించాలన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. హెచ్ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలాన అబుల్ కలాం జయంతి


బహుమతి అందిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీనివాసనగర్‌లోని హైస్కూల్‌లో శనివారం మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో మౌలాన అబుల్ కలాం ఆజాద్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాల్లో నిలవాలని ఎంపీజే రాష్ట్ర కార్యదర్శి సలీం పేర్కొన్నారు.

'వై ఏపీ నీడ్స్ జగన్' షెడ్యూలు విడుదల

పెద్దముడియం : వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంను మండల పరిధిలో ఈనెల 14వ తేదీ నుంచి 23 వరకు నిర్వహించుటకు షెడ్యూలు విడుదల చేసినట్లు ఎంపీడీఓ వెంకటరమణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 14న సుద్దపల్లె, 15న పెద్దపసుపుల 2, 16న భీమగుండం, 17న చిన్నపసుపుల, 20న గుండ్లకుంట, 21న జె.కొత్తపల్లె, 22న జంగాలపల్లె, 23న కొండసుంకేసుల సచివాలయాల పరిధిలో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

దీపావళి సందడి


మార్కెట్ యార్డు గ్రౌండ్‌లో టపాసుల దుకాణాలను పరిశీలిస్తున్న సీఐ రమేష్‌రెడ్డి

కమలాపురం : మండలంలో దీపావళి సందడి మొదలైంది. పట్టణంలోని మార్కెట్ యార్డు గ్రౌండ్ నందు టపాసులు విక్రయించేందుకు దుకాణాలు సిద్ధం చేశారు. శనివారం చిన్నారులు వారి తల్లిదండ్రులతో టపాసులు కొనుగోలు చేయడానికి రావడంతో ఆ ప్రాంగణంలో సందడి కనిపించింది.

నిబంధనలు పాటించి విక్రయాలు జరపాలి

టపాసుల దుకాణాదారులు ప్రభుత్వం విధించిన నిబంధనలను పాటించి టపాసులు విక్రయించాలని తూనికల, కొలతల శాఖ విభాగం సీఐ రమేష్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. ఎస్ఎఫ్ఓ శివశంకర్ రెడ్డితో కలసి ఆయన శనివారం మార్కెట్ యార్డులోని టపాసుల దుకాణాలను పరిశీలించారు. టపాసులపై ఎంఆర్‌పీ ధరలు లేక పోవడాన్ని గమనించిన ఆయన దుకాణాదారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఆర్‌పీ ధరలు లేకుండా టపాసులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టపాసుల విక్రయాల్లో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు.

టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోండి

లింగాల : దీపావళి పండుగ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు టపాసులు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ రవికుమార్ తెలిపారు. పిల్లలు, వృద్ధులు భారీ శబ్దాలు వచ్చే టపాసులకు దూరంగా ఉండాలని, లేదంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.

బోధనోపకరణాలపై శిక్షణ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక వైవీఎస్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ప్రొద్దుటూరు డివిజన్ సీవీ రామన్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సైన్స్ ఉపాధ్యాయులకు బోధనోపకరణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ రామన్ సైన్స్ క్లబ్ జిల్లా కన్వీనర్ విజయ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నూతన పాఠ్యాంశాలను విద్యార్థులకు సులభతరంగా బోధించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సెక్రటరీ కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ సీవీ రామన్ సైన్స్ క్లబ్ తరపున సైన్స్ టూర్, సైన్స్ ఉపాధ్యాయులకు ప్రతి రెండో శనివారం వివిధ సైన్స్ అంశాల మీద అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సలహాదారులు, ప్రధానోపాధ్యాయులు రవిప్రకాష్, గోపీనాథ్‌రెడ్డి, కాశీప్రసాద్‌రెడ్డి, వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పోరుమామిళ్ల : గత 20 సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ఆపస్ రాష్ట్ర సహాధ్యక్షుడు రామమోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆపస్ జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

డోర్ డెలివరీ సర్వీసు వినియోగించుకోండి

ప్రొద్దుటూరు : ఆర్టీసీ కార్గో డోర్ డెలివరీ సర్వీసును ప్రజలు సద్వినియోగం చేసుకుని బహుమతులు పొందాలని ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డి తెలిపారు. స్థానిక ఆర్టీసీ డిపో కార్గో పాయింట్‌లో డోర్ డెలివరీ మాసోత్సవంలో భాగంగా రెండో శనివారం డ్రాలో గిఫ్ట్ బాలాజీకి దక్కింది. కొత్తాస్ వారి సహకారంతో గిఫ్ట్‌ను డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డి అందించారు.

చంద్రమోహన్ మృతి తీరని లోటు

ప్రొద్దుటూరు కల్చరల్ : సినీ నటుడు చంద్రమోహన్ మృతి చిత్రసీమకు తీరని లోటని జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించి అందరి మన్ననలు పొందారని తెలిపారు. 1990, 1994 సంవత్సరాల్లో ప్రొద్దుటూరులో నిర్వహించిన ప్రొద్దుటూరు రవికళానికేతన్ వార్షికోత్సవంలో చంద్రమోహన్ పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన


భవన నిర్మాణాలను పరిశీలిస్తున్న వైఎస్ కొండారెడ్డి

చక్రాయపేట : మండలంలో తహసీల్దారు, మండల పరిషత్ కార్యాలయాల భవన నిర్మాణ పనులను శనివారం మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి పరిశీలించి మాట్లాడారు. పాపాఘ్ని నదిలో కె.రాజుపల్లె, హైలెవెల్ బ్రిడ్జి పనులు సుమారు 60 శాతం మేర జరిగాయని, అద్దాలమర్రి క్రాస్ వద్ద పాపాఘ్ని నదిలో హైలెవెల్ బ్రిడ్జిల పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. మండలంలోవీటితో పాటు సచివాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రుల భవనాలు, ఆర్బీకేలు తదితర అభివృద్ధి పనులు జరిగాయన్నారు. మంలంలోని సురభి గ్రామం కుప్పగుట్టపల్లె, ఊటుకూరువాండ్లపల్లె, నాగలగుట్టపల్లెలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వేదమూర్తి, సర్పంచ్‌లు శ్రీనివాసులు, హర్షద్, కిరణ్‌కుమార్‌రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అల్లాడుపల్లె మీదుగా బస్ సర్వీసులు

మైదుకూరు : మైదుకూరు డిపోకు చెందిన మైదుకూరు – ప్రొద్దుటూరు షటిల్ బస్సు సర్వీసులను అల్లాడుపల్లె దేవాలయాలు మీదుగా నడిపేందుకు నిర్ణయించినట్టు మైదుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 13 నుంచి మైదుకూరు నుంచి అల్లాడుపల్లె దేవళాలు, సీతారామాపురం గ్రామాల మీదుగా బస్సులు ప్రొద్దుటూరుకు వెళతాయని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అల్లాడుపల్లె దేవళాలకు వెళ్లే భక్తులు, సీతారామాపురం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భక్తుల పాదయాత్ర

వేంపల్లె : అయ్యప్ప భక్తులు వేంపల్లె నుంచి గండిక్షేత్రం వరకు పాదయాత్ర చేశారు. శనివారం స్థానిక రామ్మోహన్ గురుస్వామి పీఠం నుంచి జిల్లా ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన గండి వీరాంజనేయస్వామి దేవస్థానం వరకు అయ్యప్ప నామస్మరణతో భక్తులు పాదయాత్ర చేపట్టారు.